# వ్యాస కౌముది



## సాహిత్య నమూనాలు

వెల్చేరు చంద్రశేఖర్

తెలుగు వచన సాహిత్యంలో అత్యంత ప్రతిభావంతులు వస్తుపరంగా శిల్పదృష్ట్యా నవలా సాహిత్యాన్ని వినూత్న పద్ధతిలో నడిపించిన, ఉత్తరాంధ్ర పేద ప్రజల జీవద్భాషా రచనా శిల్పి, పీడిత ప్రజలకు కొండంత అండ, రాచకొండ విశ్వనాథశాస్త్రి. వచన రచనా వైవిధ్యంలో శాస్త్రి గురజాడ వారసులు. వామపక్ష ఉద్యమాల ఐక్య భావస్ఫూర్తిగల ప్రగతి కాముకులుగా విప్లవ రచయితల సంఘం (వి.ర.సం) వ్యవస్థాపక ప్రముఖునిగా బాధా సర్పదష్టుల పక్షాన నిలిచిన న్యాయవాదిగా రావిశాస్త్రి సుప్రసిద్ధులు. నిబద్ధత నిమగ్నతలను ముద్రలుగా గాకుండా నిజాయితీ; చిత్తశుద్ధితో; రచనలు జేసి పాలకవర్గ, పెట్టుబడి దారీ వ్యవస్థలని ఎండగట్టి, పాలిత పేద ప్రజల పక్షాన నిలిచిన



సమాజ హృదయమే సాహిత్యం అన్నాడు గోర్కి. సమాజానికి సాహిత్యం ప్రతిబింబం అన్నారెందరో. సాహిత్యం అనేది మంచికి హాని, చెడ్డకి సాయం చేయకుండా జాగ్రత్త పడాలని రావిశాస్త్రి గారు పదేపదే హెచ్చరించేవారు. పైగా మంచి చెడ్డలని నిర్ణయించుకోవడంలోనే మానవ చరిత్ర సాగుతుందనీ, మంచి చెడ్డల సంఘర్షణలోనే మానవ చరిత్ర ఇమిడి వుందనీ కూడా రావిశాస్త్రిగారి గట్టినమ్మకం. ఆయన సాహిత్య దృక్పథం కూడా అదే.

మంచికి హాని జరక్కుండా ఉండాలంటే, నిజం చెప్పి దాన్ని విశ్లేషించగల నిజాయితీ రచయితకి వుండాలి, ఎల్లప్పుడూ మంచి చెడుల ఘర్షనే మానవ చరిత్ర అయితే మానవుడు బాగుపడేదెప్పుడు.? ఈ ప్రశ్నకి సమాధానం, మంచి చెడు రెండు సాపెక్షాలు, కొలోనియల్ పాలకులకి మంచి, పాలిత నైసర్గికులకు చెడు, అలాంటప్పుడు మంచి చెడు అన్నది వుండదు. కొలోనియల్ పాలకులు న్యాయం కోసం చేసిన చట్టాలు నైసర్గిక ప్రజలను అదుపులో పెట్టడానికే అంటే దండించడానికే, కాని న్యాయం చెయ్యడానికి కాదు.
శాస్త్రిగారి సాహిత్యం అంతా న్యాయ వ్యవస్థ చుట్టూనే కాబట్టి అదే విశ్లేషిస్తాను.
రావిశాస్త్రి గారి దృష్టిలో ప్రస్తుత న్యాయ వ్యవస్థ

ఈ పాడు లోకానికి తగినట్టుగానే న్యాయం నిలబెట్టేడు ఇంగ్లీషువాడు. ఈ కోర్టూ, ఈ 'లా' పుస్తకాలూ, ఈ ప్లీడరీ పట్టాలూ, ఈ సాక్షి పద్ధతులూ. ఇవన్నీ వాడి భిక్షేనన్న సంగతి మర్చిపోకు.

మనం వున్నాం. సివిల్ కేసవనీ, క్రిమినల్ కేసవనీ, సాక్ష్యంతోనే సంబంధం కాని, సత్యంతో సంబంధం లేదు. న్యాయ, ధర్మం, సత్యం మాటలు పేలించు. కాని, అంతా మయేనని తెలుసుకో. పద్ధతే అలా వున్నప్పుడు, ఇందులో మనం ఏం చేసినా సరే, పాపం మనకెలా అంటుకుంటుంది? అంటుకోడానికి వీల్లేదు. పాపాలంటూ ఏమైనావుంటే, తీర్పులు చెప్తారు. కాబట్టి, ఆ పాపాలన్నీ జడ్జీలవి. ఖర్చులన్నీ పార్టీలవి. లంచాలన్నీ సాక్షులవీ, గుమస్తాలవీ. ఫీజులన్నీ మనవి. ఇంగ్లీషువాడు మనకి స్థాపించిన న్యాయం అది.

ఈ అభిప్రాయాలతో రావిశాస్త్రిగారు కథలని సమగ్రంగా నడిపిస్తే బావుండేది, కాని అయన అలా చేయ్యలేదు.

న్యాయ వ్యవస్థ ఏ దేశంలోనూ సమగ్రమైనది కాదు, లోపం లేకుండా వుండదు. మన దేశంలో కుడా అంతే మన దేశంలో అరువు తెచ్చుకున్న న్యాయవ్యవస్థ కొలోనియల్ వాసనలతో మరింత చికాకు తెప్పిస్తూ విమర్శలకి గురి అవడమే కాదు. దుర్వినియోగం అవుతుందన్నది, అందరికి తెలిసిన విషయమే.

1. సుదీర్ఘ కోర్టు కార్యకలాపాలు సామాన్యులని చికాకు పెడతాయి. యెంత సమయం వృధా! ఏళ్ళకు ఏళ్ళు మురిగిపోతాయి. కానీ న్యాయం జరగదు.
2. కోర్టు ఫీజులు, లాయరు ఫీజులు ఇవన్ని సామాన్యుడి నడ్డి విరుస్తాయి
3. కోర్టు కెక్కిన వాళ్ళ సామాజిక స్థితి, ఆర్ధిక స్థితి బట్టి తీర్పులు నిర్ణయాలు పక్కదారి పట్టచ్చు.(కాని ఇండియాలో కులాల పలుకుబడి ద్వారా బట్టికుడా అన్యాయమైన తీర్పులు జరగవచ్చు )
4. న్యాయాధికారుల్లో లాయర్లలో సాక్షుల్లో నిజాయితీ కొరవడి డబ్బు ప్రభావం కొన్ని తీర్పుల్ని ప్రభావితం చేస్తున్నాయి.
5. న్యాయ సంబంధమైన సంక్లిష్టమైన వివరణలు విశ్లేషణలు సామాన్యుడికి అందుబాటులో లేక లాయర్ల దయాదాక్షణ్యాల మీద ఆధారపడి, మరింత చికాకుకి, మోసాలకి గురిచేస్తాయి.
6. న్యాయవ్యవస్థని దేశావసరాలకు తగ్గట్టుగా సంస్కరించచక పోవడం. వోక లోపం.
7. అనేక లోపాలవల్ల కేసులు తేలక, ఏళ్ళతరబడి మగ్గిపోయి, నిలిచి పోయాయి.
8. దీని వల్ల అనేక అసమానతలకి న్యాయ వ్యవస్థ గురైనది. దీనిని ఆ వ్యవస్థలో వాళ్ళు గాని రాజకీయ వ్యవస్థలో వాళ్ళు గాని గుర్తించలేదు. పౌరసమాజం గుర్తించిందా? ఈ ప్రశ్నకి సమాధానం రావిశాస్త్రి చేసారు రచయితగా! అయతే ఆయన పాక్షిక ఆలోచనల నిబద్ధ విశ్లేషణల వల్ల జరగవల్సినంత మంచి న్యాయవ్యవస్థకి జరగలేదు.

పై లోపాల నేపథ్యంలో కోర్టు బయట బండగా న్యాయాన్ని అందించే ప్రక్రియ మొదలై, అది మాఫియా(ఇటాలియన్) అనే ముద్దుపేరు పెట్టుకుని బతికిబట్ట కట్టింది. ఇది యెంత విస్తృతి చెందిందో ప్రజలందరికి తెలుసు. అది రాజకీయాల్లో ప్రవేశించి మరింత భ్రష్టు పట్టించింది.

జీవించేహక్కు, వ్యక్తిస్వేచ్ఛ, చట్టం ముందు అందరు సమానం, అనే ప్రాధమిక హక్కులు కోర్టులు కాపాడలేకపోతున్నాయి. రచయితకి ఆ దృష్టి కూడా లోపించింది.



"అతను సుప్రీం కోర్టునుండి స్టే తెచ్చుకున్నాడు!".ఎవరికి న్యాయం జరిగినట్టు? ఇదీ మన న్యాయ వ్యవస్థ నిర్వాకం!

పై కార్టూన్ కోర్టుల నిర్ణయాన్ని అపహాస్యం చెయ్యలేదా! కాని ఎవరు పట్టించుకున్నారు?.

రావిశాస్త్రి రచనా సాగరం నిజమే, ఎన్నో నీళ్ళు కాని తాగడానికి పనికి రావు. ఆనందించడానికి, వ్యాపారానికి తప్ప! దానికి తోడు బాలగోపాల్ చెప్పినట్టు

( "అనుభవం లేని పాఠకులు అధికసంఖ్యలో వున్నారు. పాఠకుడికి చదవడం నేర్పాలి" (అహంకారం) పాఠకుడిని ఇంత తక్కువ అంచనా వేయబట్టే, ఈనాడు సాహిత్యం ఉనికి లేకుండా పోయింది.)

బాలగోపాల్ రావిశాస్త్రి గురించి ప్రత్యేకంగా ఇలా అన్నారు

"స్కూళ్ళలో కాలేజీల్లో రాజకీయ శాస్త్రం చదువుకునే వాళ్ళు దౌర్భాగ్యులు. వాళ్లకి రాజ్యాంగ యంత్రంలో మూడు భాగాలుంటాయని వాటిని న్యాయశాఖ, కార్యనిర్వాహక శాఖ, శాసన శాఖ అంటారని నేర్పుతారు.

ఆ దౌర్భాగ్యం రావిశాస్త్రికి చిన్నతనలో కలగలేదు కాబోలు, ఆ మూడింటిలో మొదటి రెండే కనబడ్డాయి. అందులో రెండో దానిలో పోలీసులు పూరి ప్రెసిడెంటు ఎమ్మెల్యే నెంబరు మాత్రమె కనబడ్డారు.

ప్రెసిడెంట్ చీకటి రూపంలోనే గాని వెల్తురు రూపంలో అంటే కర్యనిర్వాహకుడిగా కనబడ్డాడు కాదు. వర్గ సమాజంలో అన్యాయం చీకటి వ్యవహారం కాదు, వెల్తురు వ్యవహారమే వెల్తురు వ్యవహారంలోనే వ్యవస్థ దుర్మార్గమంతా వుంది. "

వృత్తి రీత్యా రాజ్యాన్ని రాజ్యాంగ యంత్రాంగాన్ని క్రిమినల్ కళ్ళతో చూడడం రావిశాస్త్రికి సహజం. కాని ఆ దృష్టి పాక్షికం. "నేరం చెయ్యడం వేరు! కేసు వొప్పేసుకోడం వేరు ..?" రావిశాస్త్రి అన్ని కధలలో ముఖ్యమైన డైలాగు, అంటే న్యాయం జరగలేదనే దాని అర్ధం. అలా ఆయన వోప్పేసుకున్న నిజం. అలాగే వ్యక్తి నడత వేరు... అతని దార్శనికత వేరు. అన్నతీరులో ....

అందుకు ఆయన ఎంచుకున్న శాశ్వత చిరునామాలో ఇమడలేక పోయారు. చిన్న సంజాయిషీ జైలు అధికారులకు యిచ్చారు.

"తన శాశ్వత చిరునామా విరసం సభ్యులతో బాటు తానూ జైలుకు వెళ్ళి నెలలూ, కాలాలూ మగ్గ వలసి వచ్చినప్పుడు మాత్రం, శాస్త్రిగారు, అ కార్యకారణానికి, పూనుకున్నారు. జైలు అధికారులకు సంజాయిషీలాంటిది రాసి ఇచ్చారు. దానితో విడుదలయ్యారు."[28]

మరో చిన్నసంజాయిషి ఆయన అభిమానులకు.....

"తన వ్యసనాల మూలంగా విరసంకు చెడ్డ పేరు రావచ్చుననుకొని రాజీనామా చేసినట్లు"[29] శాస్త్రి వివరణ.

న్యాయ వ్యవస్థ మీద, ఆ వాతావరణం మీద అయనకున్న కొన్ని అభిప్రాయాలు. అవి విమర్శకు తీసుకోడానికి ఆరు సారా కధలు ఎంచుకున్నా, ఈ కధలు ప్రోబెషణ్ వున్న సమయంలో రాసినవి. ఇప్పుడు ప్రొబేషన్ లేదు. అన్ని కధల్లో వస్తువు వొకటే, నేరేషన్ వొకటే!

మొదటికధ **"కోర్టుకురాని సాక్షులు"** గురించి కొన్ని అభిప్రాయాలు




ఆమెని ఉంచుకొని ఉన్నానని చెప్పడానికి ఫలానా ఫలానా షావుకారుగాని, తన సమక్షాన పెళ్ళి జరగలేదని చెప్పడానికి అగ్ని భగవానుడు గాని సాక్ష్యానికి రాలేదు. వస్తే ఎంత బావుణ్ణు? కాని ఒస్తారా, మనం అనుకోవడమే.

<u>**సాక్షిగా అగ్ని బోనెక్కాలా?** (Navuluri Venkateswara Rao)</u>

"కోర్టుకు రాని సాక్షులు" అన్న కథలో, వాది తన భార్యంటాడు ప్రతివాదిని, ఆమె [ప్రతివాది] కాదంటుంది. భర్తకాని భర్త దగ్గిరికి ఆమె వెళ్లి తీరాలని జడ్జి తీర్పిచ్చాడు. "భర్త" మాయమయ్యాడు తాను డబ్బుచ్చుకుని చేసిన పనయిపోగానే. అదంతా ఆమె నుంచుకుని కొడుకును కని ఒదిలించుకుందామనుకున్న షాహుకారు పన్నాగం.

న్యాయ విఘాతాన్ని ఎత్తి చూపడం; హిందూ వివాహవ్యవస్థ తంతులో సాక్షిగా భావించే అగ్ని కోర్ట్ కేసులో బోనెక్కలేదని ఎద్దేవా చేయడం ధ్యేయాలుగా 'చాత్రిబాబు' కథను నడిపారు. పోలీసుల పాత్రకాని, వాళ్ళ దర్యాప్తుకు గానీ చోటు కలిపించకపోవడంలో కథకుడు తాను చెప్పదలచిన విషయాలు చెప్పడానికి వీలు కలిపించుకున్నారు.

వాది, ప్రతివాది తరఫున చాలామంది సాక్షులు బోనెక్కారు. కానీ ప్రతివాదిని మూడేళ్లు ఉంపుడుగత్తెగా ఉంచుకుని గర్భవతిని కూడా చేసిన షాహుకారు మరియు అగ్ని కోర్టుకు రాలేదన్నది కథ ప్రధాన లక్ష్యాలుగా [రాని సాక్షులుగా] వాళ్లనే శీర్షికకు కూడా వాడుకున్నారు రచయిత.

ఒకరితో ఒకరు గొడవపడి న్యాయస్థానాల గడపలు తొక్కే దంపతులంతా అగ్నిదేవుడిని సాక్షిగా రమ్మనాలని Evidence Act

మార్చాలి. అలా వస్తుంటే కోర్టులు తగలడతాయి, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలి. వివాహ తంతు మతపరమైనది, ఒక నమ్మకం. భగవంతుడిని నమ్మే ప్రతివ్యక్తీ తనపట్ల న్యాయం ఉందో లేదో నిరూపించుకోడానికి "భగవంతుడిని" సాక్షిగా ప్రవేశపెట్టాలా? రాకపోతే అలాంటి కేసులు కొట్టెయ్యాలా? ఆ విషయాలు రచయితకు తెలుసు. ఉపయోగపడని అగ్నిని సాక్షిగా వివాహ సమయంలో పేర్కొంటారని హేతువాద ఎత్తిపొడుపు. కథలో ఒకసారి కాదు ఆరేడు సార్లు అగ్ని ప్రస్తావన తీసుకురాబడింది రచయితకు అగ్నితో ఏదో శత్రుత్వం లేదు కదా? అన్న అనుమానానికి ఆస్కారం కలిగిస్తూ. అసలు, ఈ కథలో పెళ్లే జరగనప్పుడు సాక్షిగా అగ్ని ఎలా వస్తాడు; నేను ఆ పెళ్ళికి సాక్షిని కాదు అని చెప్పడానికా?

ఈ కథకు సంబంధించినంతవరకు న్యాయవ్యవస్థ లొసుగు ఏమీ లేదు ఒక వ్యవస్థగా. దాన్ని సక్రమంగా వినియోగించి న్యాయాన్ని వండివార్చి, వడ్డించాలిసిన వ్యక్తులు - ముఖ్యంగా జడ్జి, న్యాయవాదులు - తమ బాధ్యతలను విస్మరించారు. పోలీసును దర్యాప్తుచెయ్యమని జడ్జి చేత రచయిత అనిపించలేదు ఈ కేసుకు అది అవసరమైనా. దర్యాప్తుచేస్తే రచయిత చెప్పదలచుకున్నది చెప్పే వీలవదు - అదే, ఆ ఇద్దరు ముఖ్య సాక్షులు కోర్టుకు రాలేదని కథకు ముగింపు పలకడానికి.

విదేశ యాత్రకు వెళ్లిన షాహుకారు, ఎప్పుడు తరిగొస్తాడో తెలుసుకోడం పోలీసులకు అలవికాని పని కాదు. విదేశీయానానికి వీసా, పాస్పోర్టులు అవసరం. నియమిత కాలాన్ని మించి ఏ దేశంలోనూ ఉండిపోయే వీలులేదు. సరైన కారణాలు లేకుండానే గతంలోనూ వాయిదాపడిన కేసు మరోసారి వాయిదాపడి షాహుకారును బోనెక్కిస్తే ఆ కోర్టు కూలిపోదు. రచయిత ధ్యేయం మాత్రం నెరవేరదు.

డిక్రీ జారీ చేసిన జడ్జీ దాన్ని ఎలా అమలు చెయ్యగలడు? అమలుచేయమని అడగాల్సిన వ్యక్తి ["వాది"] మాయమయ్యాడు కూడా.

**కేసులో పోలీసు పాత్రలేదు. ఆమె తిరిగి షాహుకారును చేరే ప్రయత్నం చెయ్యగలదు, అతనికి పుట్టిన తన కొడుకుతో. వాడు తీసుకోకపోతే కొడుకును చూపిస్తూ వాడిని న్యాయస్థానానికి లాగేది. షాహుకారు పిచ్చుకమీద వృథాగా బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించినట్టవుతుంది.**

**దర్యాప్తు, న్యాయవ్యవస్థలు చేతులుకలిపి ఎలా పనిచేస్తాయో తెలిసిన న్యాయవాది రాసినట్లు లేదు కథ. ఆమె వ్యక్తిస్వేచ్ఛకు స్థానం కలిపించలేదు. అతిశయాన్ని కళలో అలంకారంగా వాడుకోవచ్చుగాని దాని చూరుపట్టుకుని అది కూలేదాకా వేలాడకూడదు.**( వెంకటేశ్వరరావు గారి విమర్శ సమాప్తం)

ఈ కథ వోక్రిమినల్ మైండ్ గురించి, కానీ అది సోషల్ ఢీంగా వంచించ బడ్డ ఆడదాని గురించి అన్న భ్రమ కలుగచేస్తారు రావిశాస్త్రి గారు....... పై విమర్శ సమగ్రంగా వుంది.

**రెండో కథ పేరు "దేముని ఎదుట ప్రమాణం చేసి"-**

లక్ష్మయ్య పొట్టిగా ఉన్నప్పటికి ఎత్తయిన తలపాగా పెట్టడం చేత అంత పొట్టిగా ఆవుపించడం లేదు. దాదాపు యాభై సంవత్సరాలున్నప్పటికీ మంచి బలంగా ఉన్నాడు. బుగ్గల నిండా, పెదవుల నిండా దుబ్బులాంటి మీసం ఉంది. మీసంలోంచి కనిపించినంతమట్టుకు పెదవుల మీద చిరునవ్వుంది. నుదుటిమీద నామం ఉంది. లక్ష్మయ్యని ప్రమాణం చేయమన్నాడు బెంచి గుమాస్తా. ప్రమాణం చేయడం అంటే ఏమిటో తెలియకపోడం చేత కాబోలు సాక్షి కొంత గడబిడపడ్డాడు. కొంత శ్రమపడి, ఎలాగయితేనేం, "దేవుని యెదుట ప్రమాణం చేసి అంతా నిజమే చెప్తాను. అబద్ధం చెప్పను" అనే మాటల్ని సాక్షి పెదవుల్లోంచి బైటకి లాగేడు బెంచీ గుమాస్తా.

ప్రమాణం చేసే సాక్షి ముఖం, సాక్షి మీసం, సాక్షి నామం, సాక్షి చిరునవ్వు, సాక్షి వినయం అన్నీ చూసి "ఫర్వాలేదు. మంచివాళ్లాగే ఉన్నాడు" అని జడ్జీగారు అనుకున్నారు.

**జడ్జి ఇంటిలో వంటవాడే దొంగసాక్షి, అంతా నాటకీయత తప్ప ఆలోచన తక్కువ.**

బైటకు వచ్చిన లక్ష్మయ్య ప్రతివాది ఇంట్లోకి వెళ్లి మీసం, తలపాగా తీసేసి, నామం చెరుపుకొని జడ్జీగారి వంటవాడిగా మారిపోయేడు. క్లబ్బు నుంచి రాత్రి ఇంటికి వస్తూనే జడ్జీగారు వంటమనిషిని పిల్చేరు.

**అంటే జడ్జి, వంటవాడు కుమ్మక్కయ్యారనా?, లేదా జడ్జికి బుర్ర లేదనా? రెండోదే శాస్త్రి గారి ఆలోచన, ఆయన జడ్జిని పిడకల గుట్ట మీద కూర్చో బెట్టారు. ఈ జడ్జిల మీద న్యాయవ్యవస్థ మీద ఆయనకీ నమ్మకం లేదు. అది ఆయనలో నిజాయితీ కాని సంప్రదాయాలని, ఈ కొలోనియల్ వ్యవస్థలని, పరస్పర విలువలని కలిపేయడం ఎందుకో సరి కాదు అనిపిస్తోంది. అగ్ని సాక్షిగా జరిగిన వివాహాలు ఏ సర్టిఫికేట్ రిజిస్ట్రేషన్ లేకుండా తొంభై శాతం విజయవంతంగా నడిచాయి, ముగిసాయి కుడా!**

<u>పాపి అన్న కధలో కొన్ని అభిప్రాయాలు. పాపం అన్నది హిందూ సంప్రదాయ ఆలోచనా పద్ధతి.</u>

"ఎందుకు తెలీదు? ఎంత పుణ్యం చేసుకుందోగాని గొప్ప చావు కొట్టేసింది తల్లి. తిన్నగా కైలాసానికి వెళ్ళి తీరాలి" అన్నాడు దాసుగారి ముఖ్యమంత్రి.

"కేడీగాళ్ళు చెంట్రల్ జెయిల్ కెళ్ళినట్లు" అన్నాడు అతని డిప్యూటి.

ఇక్కడ కుడా కేడీ జైలు కేళ్ళడం, పుణ్యం అనే ప్రేరణతో మంచి చెయ్యడం వోకటేనా? సరస్వతినదిలా!(ఇది హిందూ మధ్యతరగతివాళ్ళ నమ్మకం)సంఘంలో సారా (నాటుసారా) ఎవరి నిర్వాకంతో పారుతోంది? ఈ అనుకరణలు పోలికలు దేనికి చేసినట్టు? దీని వల్ల ఆయన ఏమి చెప్పదలచు కున్నట్టు?

మొత్తంమీద అందరి చలవవల్లా, ఒడుదుదుకు లేమీ లేకుండా త్రివేణీ సంగమం వద్ద సరస్వతీనదిలా ఊరంతా సారా ప్రవహిస్తోంది. ప్రాతఃకాలంలో, సాయం సంధ్యలో, నిశిలో, మోటారు ట్యూబులో, మోటారు కార్లలో, బళ్ళలో, సైకిళ్ళలో, పడవల్లో, కూలీ భుజాలమీదులలో, ఆడవారి కోకల కిందులో, ఊరంతా అన్ని స్థలాల్లో సారా చకచకా సరఫరా అవుతోంది. కొట్లదగ్గర గళాసులు జోరుజోరుగా

**మరో కధ పుణ్యం, ఆ కధలో కొన్ని ఆలోచనలు**

"లేవు. లోకంలో పాపపుణ్యాలు లేవు. లాభనష్టాలే ఉన్నాయి" అని నేను మళ్ళీ అన్నాను.

చెడ్డ విషపు వెధవ! అలాటి పాపిష్టి విషపు వెధవలు నరకానికి వెళ్తారంటే నేను ఖచ్చితంగా నమ్ముతాను. ప్రస్తుతం నామీద దుష్ప్రచారం చేసీ దెబ్బతీయడానిక్కూడా తప్పక ప్రయత్నం చేస్తాడు. ఇలాంటి వెధవలు చెడుపూ చిల్లంగీకూడా పెట్టేసినా పెట్టేస్తారు. కీడెంచి మేలెంచాలి. సాయంకాలం కోవెల్లో కెళ్ళి ఓ కొబ్బరికాయ కొట్టేస్తాను, లాభిస్తే లాభిస్తుంది. లేకపోతే లేదు. దేముడికో దండం పారేస్తే నష్టమేం లేదుకద. ఆ మధ్య ఒక మేస్ట్రీటుండేవాడు. పేరడక్కండి, మీకూ తెలుసు. ఆయన థీరీ ఏమిటో తెలుసా? ఇంత చదువు చదువుకొని ఇంత వుద్యోగం చేస్తూ నేనే యింత యింత దొంగ వెధవని కదా? మరింక ఈ ముద్దాయీ వెధవలు కాకపోతారా? అని, అదీ అతగాడి థీరీ. అందువల్ల కోర్టుకొచ్చిన ముద్దాయికల్లా అధమం ఆరేసి నెలలు గుచ్చేసేవాడు. మావాడి థీరీ కూడా అదే. తను దొంగ కాబట్టి నేను బందిపోటు దొంగనవాలి. నేను వెధవని కాబట్టి అది మండయి తీరాలి. అదీ మావాడి థీరీ!"

"కోపం తెచ్చుకోకురా సోదరా! ఎందుకంత కోపం? నీచపుముండతో సంబంధం వుందికదా అన్చెప్పి నిన్నుకూడా నీచపు వెధవ కింద జమకట్టడం లేదు" అన్నాను నేను.

"జమ కట్టుకో నాకేం భయంలేదు."

"భయమెందుకూ? సిగ్గుండాలి."

ఇది పుణ్యం కధలోదే  శాస్త్రిగారు నీఛముండలన్నారు. బావుంది కాని "శంకరాభరణంలో క్షుద్రులెరుగని నిర్నిద్రగానమిది అవధరించరా వినితరించారా," అంటే ఆయనకి తప్పయి పోయింది ! "క్షుద్రులు అని పీడితజనాన్నిఅవమానించినట్టు? " అని వాపోయారు.

**ఆఖరిని  మోక్షం కధలో కొన్ని ఆలోచనలు**

"మాట్లాడవేం; సారా పట్టుకున్నారా?"

ఆడదాన్ని, సరిగా, రోజులాగే కసిరాను. మరేం ఫరవాలేదు.

"పట్టుకున్నారా??"

"పట్టుకున్నారు బాబూ."

"నేరం చేశావా?"

"నేరం చేసేవా అంటే ఏటిసెప్పేది బాబూ! అర్ధరూపాయి కూల్డబ్బులిచ్చి మొయ్యమన్నారు బాబూ!"

"అదే నేరం! చేశావా?"

"ఏ టెరగనట్టు సావుకారుబాబూ ఒల్లకున్నాడు, బాబూ."

"షావుకారు సంగతి కాదు; నువ్వు నేరం చేసేవా? లేదా?"

"సేసేను బాబూ"

"డబ్బు కట్టుకోగలవా?"

"ఎంత బాబూ?"

"వంద."

"వొంద రూపాయలే వుంటే, అర్ధరూపాయి కూల్డబ్బులకి అమ్ముడు పోతానా బాబూ?"

**ఇక్కడ జడ్జికి అర్ధం కాలేదా, ఆమే ఏమి చెప్తోందో లేక నిజంగా కొలోనియల్ నుండి అరువు తెచ్చుకున్న న్యాయ వ్యవస్థ అలాగే తగలడిందా? ఎందుకంటె ఎవరో నేరం చేసారు అంటే జడ్జి దాన్ని పట్టించుకోలేదు ? దానికి పిచ్చి పట్టిందా?**

మరొక పడుచువాడు.

"నాలుగు గేలన్ల సారా దొరికిందా?"

"దొరికింది."

"అయిదు నెల్లు."

జెయిలు జెయిలు!!

"జెరిమానా కడతాను బాబో!"

"వీల్లేదు."

"మొన్న అప్పారావుకి పదిగేన్లకి రెండొందలేసేవు బాబూ!"

"నోర్మూయ్యరా. రాస్కెల్!"

"డబ్బు తెచ్చాడు బాబూ, షావుకారు."

"వీల్లేదు."

"రెడీగుంది బాబూ."

"వీల్లేదు."

"బాబూ బాబూ."

"అయిదు నెల్లుండు."

"బాబో బాబో!"

"రాసేసేను"

"బాబో బాబో! జెయిలొద్దు బాబో! జెరిమానా కడతాను బాబో! జెయిల్లో చంపేస్తారు బాబో! నన్ను చంపేస్తారు బాబో! జరిమాన కడతాను బాబో!"

చంపేసినా సరే.

"వీల్లేదు."

"బాబో బాబో! నా కేసుకాదుబాబో, షావుకారుకి బదలా నా నొప్పుకున్నాను బాబో! ఆడి కేసు బాబో! డబ్బు తెచ్చాడు బాబో! పోలీసోళ్ళ నడగండి బాబో! ఆడికేసు బాబో నా నొప్పుకోను బాబో! జెరిమానా ఎయిస్తం అన్నాడు బాబో! జెయిలెయ్యకు బాబో! నా సారా కాదు బాబో! జవాను బాబును అడగండి బాబో! జెయిలెయ్యకు బాబో!"

"వీల్లేదు పో!"

"బాబో! బాబో! నా నొప్పుకోను బాబో! ఏస్తే జెరిమానా ఎయించుబాబో."

**యే శిక్ష వెయ్యాలో ముద్దాయే చెబుతాడు ?**

ఈ పాడు లోకానికి తగినట్టుగానే న్యాయం నిలబెట్టేడు ఇంగ్లీషువాడు. ఈ కోర్టూ, ఈ 'లా' పుస్తకాలూ, ఈ ప్లీడరీ పట్టాలూ, ఈ సాక్షి పద్ధతులూ. ఇవన్నీ వాడి భిక్షేనన్న సంగతి మర్చిపోకు.

**ఆ మాత్రం తెలివి కోర్ట్ కొచ్చిన ప్రతివాడికి వుంది! అందుకే మేజిస్ట్రేట్ కి పిచ్చి పట్టింది! "వాడి బిక్ష" అయినప్పుడు, జడ్జిలకి పిచ్చి ఎత్తుతుంది? ఇది న్యాయ వ్యవస్థలో లోపమా? లేక అన్యాయమా?**

జనంలో "మేస్ట్రీటు మేస్ట్రీటు" అని గొడవ బయలుదేరింది. అతణ్ణి ఇద్దరు లోనుంచి తోసి ఒకరు బైటనుంచి లాగ్గా ఎంతో పోట్లాడిన పిమ్మట చివరికి ముగ్గురు పోలీసులు పట్టుకోగా వెర్రిగా వాళ్ళ మధ్యని నిలబడ్డాడతను. జనాన్ని చూసి బెదిరేలోపున అతని కళ్ళు ఎదురుగా వున్న గేటుమీద బోర్డుమీద పడ్డాయి. బోర్డుమీద అక్షరాలని పైకి బిగ్గరగా విడివిడిగా చదివేడతను.

"గవర్నమెంటు, పిచ్చాసుపత్రి!! ఒహోహో! మర్చేపోయాను. గవర్నమెంటుకి, పాపం, పిచ్చెక్కింది కదూ? ఎలా ఉందో ఏమిటో? పదండి చూద్దాం. అలా నిలబడి చూస్తారేమోయ్ జవాన్లు? పదండి చూద్దాం" అంటూ అతను గేటులోకి దారితీసేడు.

"గవర్నమెంటుకి పిచ్చెక్కడం కాదుకాని, మనం బతికేం"అనుకుంటూ అతని వెనక పోలీసు ఎస్కార్టు పార్టీ నడిచింది.

**ఇది నేరం అనే నిర్ధారణ చేయవలసిన వ్యవస్థ ఇంత అధ్వాన్నంగా వున్నా న్యాయవ్యవస్థ గురించి, దాని దౌర్జన్యం గురించి భయపడి, కళ్ళే కాదు మెదడుగుడా పని చెయ్యని (బ్రెయిన్స్ డేడ్) మనిషి బతికే వున్నాడు, అన్న ఉద్దేశంతో, కోర్టులకి ప్రజలు దూరంగానే వుంటారు. మరి. దీనికి కారణం రావిశాస్త్రి గారు గుర్తించారు, ఆయన మాటల్లో**

మనం వున్నాం. సివిల్ కేసవనీ, క్రిమినల్ కేసవనీ, సాక్ష్యంతోనే సంబంధం కాని, సత్యంతో సంబంధం లేదు. న్యాయ, ధర్మం, సత్యం మాటలు పేలించు. కాని, అంతా మయేనని తెలుసుకో. పద్ధతే అలా వున్నప్పుడు, ఇందులో మనం ఏం చేసినా సరే, పాపం మనకెలా అంటుకుంటుంది? అంటుకోడానికి వీల్లేదు. పాపాలంటూ ఏమైనావుంటే, తీర్పులు చెప్తారు. కాబట్టి, ఆ పాపాలన్నీ జడ్జీలవి. ఖర్చులన్నీ పార్టీలవి. లంచాలన్నీ సాక్షులవీ, గుమస్తాలవీ. ఫీజులన్నీ మనవి. ఇంగ్లీషువాడు మనకి స్థాపించిన న్యాయం అది.

**మరి ఇంత తెలిసి కొలోనియల్ న్యాయవ్యవస్థని, మనం ఎలా అన్వయించుకుంటే మనకి న్యాయం చేకూరుతుంది? అన్న ఆలోచన**

**చేసి, ఆ విధంగా కథలు నడిపించివుంటే బావుండేది. హాస్యానికి రాసిన కథలలా వున్నాయి. ఎందుకంటె....**

> అందరికీ ఎడంగా, హాలుకి ఒక చివరగా, రెండు గుమ్మాలకి మధ్యగా, పిడ క కుప్ప ఎక్కిన ఇంటి అల్లుడిలా, ఎత్తుగా డయస్ ఎక్కి కూర్చీలో కూర్చున్నారే, వారే జడ్జీగారు. పిడకల

**జడ్జి మీద శాస్త్రిగారి అభిప్రాయం.**

**ఆయన ఇల్లీగల్ సారా వ్యాపారానికి దారి తీసిన జీవన పరిస్తితులని విశ్లేషించి కథ నడిపితే ఇవి నిజంగా సారా కథలయ్యేవి!**